టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌కు వినతి

మంత్రి కేటీఆర్‌ను సత్కరించి వినతిపత్రం అందజేస్తున్న టీఎన్‌జీవోఎస్ నాయకులు

ఖమ్మం, సెప్టెంబర్ 30: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ అప్జల్ హాసన్, ఆర్‌వీఎస్ సాగర్ రాష్ట్ర ఐటీ, పురపాల కశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం ఖమ్మం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను మున్సిపల్ కార్యాలయం వద్ద కలిసి శాలువాతో సత్కరించారు. వారితో పాటు టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి జీఎస్.ప్రసాద్‌రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సుంచు వీర నారాయణ, టౌన్ అధ్యక్షుడు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు బ్లూమింగ్ మైండ్స్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

రఘునాథపాలెం, సెప్టెంబర్: జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఖమ్మం నగరం బల్లేపల్లికి చెందిన బ్లూమిండ్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల నార్త్, సౌత్ జోన్ స్థాయిలో జరిగిన పోటీల్లో పాఠశాలకు చెందిన బి మహి, బీ పల్లవి అండర్-17 ఖోఖో బాలికల విభాగంలో, బాలుర విభాగంలో అండర్ -14లో రోహిత్, గిరిధర్‌రెడ్డి, శాంతి నికేతన్ దొర, సాయిచరణ్, రేవంత్ వాలీబాల్ క్రీడలో సత్తా చాటారు. వీరు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ అభినందించారు.

ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో 32మంది ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 30: నగరంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్, టీఎస్‌కేసీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో 32మంది ఎంపికైయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ జాకీరుల్లా తెలిపారు. ఇంటర్ అర్హతపై నిర్వహించిన ప్రాంగణ నియామక ప్రక్రియలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం నుంచి 95 మంది పాల్గొన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ వి సాంబశివరావు, రమాసత్యవతి, శ్రీనివాస్, అనురాధ, కిశోర్‌కుమార్, వేదాద్రి, వేణుమాధవ్, ఎంవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసనలో గ్రాండ్ పేరెంట్స్ డే

గ్రాండ్ పేరెంట్స్‌తో విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 30: నగరంలోని అభ్యాసన సీబీఎస్ఈ స్కూల్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు హాజరుకాగా వారిని యాజమాన్యం సన్మానించింది. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, గొల్లపూడి రాంప్రసాద్, ఎం చైతన్యకృష్ణ, ప్రిన్సిపాల్ నాగప్రవీణ, ఏజీఎం వేముల విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలి

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 29: నగరంలోని శాంతినగర్ ఉన్నత పాఠశాల, ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అక్టోబర్ 1న నిర్వహిస్తున్నామని సంఘం గౌరవాధ్యక్షుడు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1975 నుంచి 1985 వరకు పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులంతా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు పార్క్ కన్వెన్షన్ హాల్ (గొరిల్లా పార్క్)లో మహా సమ్మేళనం ఉంటుందని, సమ్మేళనానికి 40 ఏండ్ల క్రితం చదువుకున్న దాదాపు వెయ్యి మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30: పేదింటి ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్ సర్కార్ నిలబడుతున్నదని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండల కార్యాలయ ఆవరణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్‌ల పంపిణీలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డల పెండ్లిళ్లకు సాయం చేస్తున్న సర్కార్ బీఆర్ఎస్ సర్కార్ అన్నారు. ప్రతి ఒక్కరూ సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డీసీసీబీ అధికారులకు ఉద్యోగోన్నతులు

ఉద్యోగోన్నతి పొందిన అధికారులతో చైర్మన్ నాగభూషణం

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 30: జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలోని ఆయా బ్రాంచీల్లో పనిచేస్తున్న పలువురు అధికారులకు ఉద్యోగోన్నతులు లభించాయి. శనివారం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సదరు అధికారులకు నియామక పత్రాలు అందజేశారు. డీసీసీబీ పరిధిలో 15 మందికి ఉద్యోగోన్నతులు లభించాయి. ప్రస్తుతం మేనేజర్‌గా పని చేస్తున్న కళ్యాణికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా, అసిస్టెంట్ మేనేజర్లుగా విధులు నిర్వహిస్తున్న ఇందు, సతీష్, మమతకు మేనేజర్లుగా, స్టాఫ్ అసిస్టెంట్లుగా రేష్మా, శరత్, చంద్రిక, నిరీష, చరిష్మా, శిరీషా, కృష్ణవేణి, సునీల్, బాలకృష్ణ, ఉదయ్, ప్రార్థన, విజయ, సుధాకర్‌కు అసిస్టెంట్ మేనేజర్లుగా ఉద్యోగోన్నతి లభించింది. సర్వీస్ కేటగిరీ ద్వారా ఉద్యోగోన్నతులు ఇవ్వాలని ఇప్పటికే పాలకవర్గం నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిబంధనలు, అర్హత ఆధారంగా 15 మందికి అవకాశం కల్పించామని చైర్మన్ తెలిపారు. తొలుత ఐబీపీఎస్ ద్వారా ఈ నెల10వ తేదీన రాతపరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం బ్యాంక్ చైర్మన్, టెస్కాబ్ అధికారి వివేక్, బ్యాంక్ సీఈవో ఏ వీరబాబు, బ్యాంక్ ప్రొఫెషనల్ డైరెక్టర్ పీ రాంబ్రహ్మం ఆధ్వర్యంలో ఇంటర్వులు నిర్వహించి తుది జాబితా ఖరార్ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగోన్నతి పొందిన అధికారులు బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ సూచించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ ఏ వీరబాబు, జీఎంలు నర్మద, పద్మావతి, డీజీఎంలు, ఏజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో ప్రభాకర్ సేవలు అభినందనీయం

మధిరటౌన్, సెప్టెంబర్ 30: మండల విద్యాశాఖ అధికారిగా వై.ప్రభాకర్ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల సీఆర్‌పీలు బృందం శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. నాలుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్.విజయశ్రీ, మురళీమనోహర్, చెరుపల్లి శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

మధిరటౌన్, సెప్టెంబర్30: కామన్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ -2023 సీట్ అలాట్మెంట్‌లో మధిర ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి సీట్లు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, ప్రోత్సహించిన కళాశాల సిబ్బందిని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్.శాస్త్రి, వైస్‌ప్రిన్సిపాల్ రవి అభినందించారు.

దేశ స్వచ్ఛత కోసం శ్రమదానం

ముదిగొండ, సెప్టెంబర్ 30 : ముదిగొండ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం అవసరమనీ చెట్లను పెంచి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మోదుగు వెంకట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 30: రేమిడిచర్ల గ్రామానికి చెందిన మాలోతు వినయ్‌సాగర్ కుమారుడు అరవింద్‌నాయక్ వారణాసిలో ఐఐటీ చదువుతున్నాడు. పేద కుటుంబం కావడంతో సదరు విద్యార్థికి ప్రధానోపాధ్యాయుడు దండెం సత్యనారాయణరెడ్డి రూ.40 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థి తండ్రి వినయ్‌సాగర్‌కు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జమలాపురపు గోపాల కిషన్‌రావు, సామినేని రామారావు, రామిశెట్టి ఏసుబాబు, వై.నాగేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

నివాళులర్పిస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

కూసుమంచి రూరల్, సెప్టెంబర్ 30: గట్టుసింగారంలో శనివారం మృతి చెందిన ఆడెపు వెంకయ్యకు బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించారు. ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు చాట్ల పరశురామ్, వెల్లంపల్లి కోటేశ్వరరావు, వాకా సుధారాణి, షేక్ అలీ, సైదుబాబు, ఆడెపు వీరస్వామి, ఉదయభాస్కర్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఎమ్మెల్యే తరుపున ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30: పిండిప్రోలులో బీఆర్ఎస్ కార్యకర్త పాలవాయి మల్సూరు కుమారుడు ఉపేందర్(45) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించిఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తరుపున మృతుని కుటుంబాకి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. పులుగుజ్జు వెంకటేశ్వర్లు, చామకూరి రాజు, పరికపల్లి చంద్రశేఖర్, తాతా రవీందర్, కత్తుల రాజు, పాలవాయి సురేశ్, కిన్నర రమేశ్, పెద్ద వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

భారతి మృతికి నివాళి

బోనకల్లు, సెప్టెంబర్ 30: బీఆర్ఎస్‌మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావుకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి భారతి ఇటీవల అనారోగ్యం కారణంగా గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. చికిత్స అనంతరం ఆమె ఆరోగ్యం కుదురు పడకపోవడంతో ఆరోగ్యం క్షీణించి శనివారం మృతిచెందారు. ఆమె మృతిపట్ల జడ్పీ వైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, రైతుబంధు మండల కన్వీనర్ వేముల ప్రసాద్, మండల కమిటీ సభ్యులు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616